క్లుప్తంగా

ఆర్జీ–1 ఏరియాలో సేఫ్టీ జీఎం పర్యటన



వ్యూ పాయింట్ ద్వారా క్వారీని పరిశీలిస్తున్న సేఫ్టీ జీఎం గురువయ్య, అధికారులు

గోదావరిఖని: రామగుండం రీజియన్‌లో గురువారం కార్పొరేట్ సేఫ్టీ జీఎం కె.గురువయ్య పర్యటించారు. ఆర్జీ–1 ఏరియా జీడీకే–5 ఓసీపీ క్వారీని సందర్శించి, డంపుయార్డుల్లో లైటింగ్, వాహనాల రాకపోకల కోసం చేపట్టిన ఏర్పాట్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. ఫైర్ ఫైటింగ్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. అధిక ఉష్ణోగ్రత దృష్ట్యా ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే చేపట్టాల్సిన జాగ్రత్త చర్యలను మాక్‌డ్రిల్ ద్వారా అందరికీ అర్థమయ్యేలా వివరించారు. ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్, అధికారులు బైధ్యా, గుప్తా, డి.రామస్వామి, అనిల్‌గబాలే, శ్రీనివాస్, మహేశ్ ఉన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థులకు అభినందన



అభినందిస్తున్న అధినేత నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్: ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్‌లోని పాఠశాలలో 10జీపీఏ సాధించిన ఏగోలపు కౌశిక్, వెంగళదాసు అన్విత, గోపిడి కతికరెడ్డి, ముత్యాల పూజశ్రీ, కుంచాల రిషిక, పడాల హర్షిత, మట్ట శ్రీజరెడ్డి, గొడుగుల శ్రీహిత, పూరెల్ల నిహాల్‌తేజ్, మేకల కృష్ణకుమారి, దాసరి దివ్యచరణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు ఉన్నారు.

రేపు ఇసుక డంపు వేలం

ముత్తారం: ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న ఇసుక డంప్‌కు 4న ముత్తారం తహసీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్ సుమన్ ప్రకటనలో తెలిపారు. 60ట్రాక్టర్ల ఇసుక ధర రూ.1,13,400 ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు రూ.5వేల ధరావత్ చెల్లించి హాజరు కావాలన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామంలో అమ్మ భగవాన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్ ప్రారంభించారు. కాగా అమ్మ భగవాన్ సేవాసమితి చైర్మన్ పెసరి శంకర్ ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యం పంపిణీ చేయగా, అదే గ్రామానికి చెందిన ముచ్చర్ల విజయ్ ఇటీవల ప్రమాదానికి గురికాగా తలకు గాయాలయ్యాయి. అతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం, జూల లింగయ్య, నక్క రాజ్‌కుమార్, మద్ది తిరుపతిగౌడ్, బర్పటి శ్రీనివాస్, కొదురుపాక పవన్, మాధవరావు, గౌరై చందు, ధర్మాజి శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు



మద్దతు తెలుపుతున్న ఎంఐఎం నాయకులు

విద్యానగర్(కరీంనగర్)/పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎంఐఎం పార్టీ మద్దతు ప్రకటించింది. గురువారం ఎంఐఎం పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ నాయకులతో కలిసి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ఇమ్రాన్ అడ్వకేట్, ముఖీమ్, ఇమ్రాన్, కలీం, నసీర్, ఖాలీద్, జాకీర్, నాయబ్, షాకిర్, అఫ్సాన్, శబర్, అలీ, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

ఎలిగేడు: మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈవో కవిత అన్నారు. గురువారం ఎలిగేడు మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల సమన్వయ సమావేశం ఎంపీడీవో భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగింది. పీఆర్ ఏఈ జగదీష్, ఏపీఎం సుధాకర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, పాఠశాలల హెచ్‌ఎంలు, అమ్మ ఆదర్శ పాఠశాలల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఓటు ప్రాధాన్యంపై వినూత్న ప్రచారం



ఫ్లెక్సీతో ఓటు ప్రాధాన్యంపై అవగాహన



చేతులకు గోరింటాకుతో ఓటు ప్రాధాన్యంపై అవగాహన

రామగుండం: అంతర్గాం మండల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం గ్రామాల్లో వినూత్నంగా అవగాహన కల్పించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం తగ్గుతున్న క్రమంలో ప్రజల్లో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ప్రాధాన్యం, ఓటుహక్కు వినియోగంతో జరిగే మార్పులు, చట్టాలను రూపొందించడంలో ఓటు విలువ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగానే గ్రామాల కూడళ్లలో ముగ్గులు, మహిళల చేతులకు గోరింటాకు, ఫ్లెక్సీలతో ఊరేగింపుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో ఎంఏ.అలీం, ఐకేపీ ఏపీఎం సంది నర్సమ్మ, సుజాత, నిర్మల, భిక్షపతి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పన కాంగ్రెస్‌తోనే సాధ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కాంగ్రెస్‌తోనే సాధ్యమని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గురువారం రాత్రి స్థానిక 7, 6, 25వ డివిజన్లలో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేతిగుర్తుపై ఓటు వేసి గడ్డం వంశీని గెలిపించాలని కోరారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు కుట్ర

గోదావరిఖనిటౌన్: సింగరేణి, రైల్వే, ఎల్‌ఐసీ వంటి సంస్థలను ప్రైవేటీకరించేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం స్థానిక ఎల్‌ఐసీ ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ఎన్నికల తర్వాత ఈ ప్రాంత అభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యేను ఎల్‌ఐసీ అధికారులు సన్మానించారు. బ్రాంచ్ మేనేజర్ నందిగాం శ్రీనివాస్‌రావు, ఏబీఎం నాగేంద్రకుమార్, ఏవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమానాయక్

రామగిరి: పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ విజయవంతం చేయాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వి.హనుమానాయక్ సూచించారు. సెంటనరీకాలనీ జేఎన్‌టీయూ కళాశాలలో గురువారం పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించాల్సిన బాధ్యతలపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పీవోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మే 13న జరిగే పోలింగ్‌ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎం యంత్రాల పనితీరు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ కనెక్షన్‌ల తీరుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు ఎండీ.ఆరీఫొద్దీన్, రాంచందర్ రావు, నాయబ్ తహసీల్దార్ సుదాటి కోటేశ్వర్‌రావు, మాస్టర్ ట్రైనర్స్ గోపు రవీందర్‌రెడ్డి, హరి ప్రసాద్, భరత్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, కార్యాలయ సిబ్బంది కట్ట కుమార్, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఓదెల: ఇటీవల వెల్లడించిన పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన మండలంలోని కొలనూర్ హైస్కూల్ విద్యార్థులను హెచ్‌ఎం నిట్టూరు యేసుదాస్, కార్యదర్శి మహేందర్‌రెడ్డి అభినందించారు. ప్రతిభ కనబరిచిన శశ్విత్ ప్రసాద్, సృజన, సంజన, అయేషాసిద్దిఖిని గురువారం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పీఈటీ ప్రణయ్, జూనియర్ అసిస్టెంట్ ఖలీల్ పాల్గొన్నారు.

పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం





జూలపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు, యైటింక్లయిన్‌కాలనీ: ప్రచారంలో నాయకులు

జూలపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్, తేలుకుంట, చీమలపేట, నాగులపల్లె గ్రామాల్లో గురువారం ఉపాధిహామీ పనిస్థలాల వద్ద కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, వేణుగోపాలరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొజ్జ స్వామి, గండు సంజీవ్, రవీందర్‌రెడ్డి, నర్సింహయాదవ్, సిరకొండ కొమురయ్య, బండి స్వామి, హన్మంతరెడ్డి, ఈర్ల స్వామి, తొంటి మధు, అంజయ్య ఉన్నారు.

గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం

జ్యోతినగర్: పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేపట్టారు. గురువారం రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్‌లోని మల్కాపూర్, రామయ్యపల్లెతో పాటు పలు ప్రాంతాల్లో డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి రవి ఆధ్వర్యంలో డివిజన్ క్లస్టర్ మురళీకృష్ణ గడపగడపకూ వెళ్లి చేతిగుర్తుకు ఓటు వేయాలని కోరారు. సిరబోయిన శంకర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కుంట భాగ్యలక్ష్మి, నర్సయ్య ఇరుగురాల యేసన్న, చిలుముల గట్టయ్య పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి కోరారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన ఏరియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు.

ఇంటింటి ప్రచారం..

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ శ్రేణులు అనుమాస శ్రీనివాస్, సిరిశెట్టి సతీశ్, ఇఫ్తాకార్ అహ్మద్, బందారపు బుగ్గరాములుగౌడ్, సూర తార, తాజ్, యాకూబ్ ఉన్నారు. అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్, ఎగ్లాస్‌పూర్, ఆకెనపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్ ఉపాధిహామీ పని స్థలానికి వెళ్లి వంశీకృష్ణ తరఫున ఎన్నికల ప్రచారం చేపట్టారు.

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ అన్నారు. గురువారం పందిల్ల, మల్యాల, ఆరెపల్లి, గ్రామాల్లో పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు చెందిన కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఎంపీటీసీ రావి సదానందం, మాజీ జెడ్పీటీసీలు లంక సదయ్య, గోపగాని భాగ్యమ్మ పాల్గొన్నారు.

ఎలిగేడు: కాంగ్రెస్ పెద్దపల్లి అభ్యర్థి వంశీకృష్ణను గెలిపించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కోరారు. గురువారం రాత్రి ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, మాజీ సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, కొండ తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయండి

రామగిరి: మే 3న నిర్వహించనున్న ఐఎన్‌టీయూసీ 78వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. సెంటనరీకాలనీలోని స్థానిక శ్రీపాద భవన్‌లో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐఎన్‌టీయూసీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

యాదవులను పట్టించుకోని పాలకులు

పెద్దపల్లిరూరల్: యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, గొర్రెల యూనిట్ల పథకం కోసం నిధులను కేటాయించడంలోనూ విఫలమైందని యాదవసంఘ నాయకుడు మారం తిరుపతియాదవ్ ఆరోపించారు. పెద్దపల్లిలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు సంపత్, కొమురయ్య, లత, రాములు, మల్లేశ్, నిఖిల్, చంద్రమౌళి ఉన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక శాఖ సారథి కళాకారుల బృందం ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాకారులు జనగామ రాజనర్సు, కోంండ్ర వెంకన్నగౌడ్, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్‌గౌడ్, సలెంద్ర రాజన్న, ఇల్లందుల మల్లేశ్‌గౌడ్, దీకొండ శ్రావణ్, రేణుక పాల్గొన్నారు.

నేత్రదానం

మంథని: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన గీట్ల ప్రతాప్‌రెడ్డి(102) అనారోగ్యంతో మరణించారు. కాగా ఆయన నేత్రాలను దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ సభ్యుడు బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐబ్యాంకు టెక్నీషియన్ రాజన్న సహకారంతో మృతుడి నేత్రాలను హైదరాబాద్‌కు తరలించారు. కుటుంబ సభ్యులను ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మెరుగు బీష్మాచారి, కేఎస్.వాసు, జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి అభినందించారు.

ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రమేశ్

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా టీ.కే రమేశ్‌ను ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ముంజ శ్రీనివాస్, కత్తెర్ల చందర్, ప్రధాన కార్యదర్శిగా తోట్ల తిరుపతి, కార్యదర్శిగా కూర్మ అరుణ్ దీక్షిత్, కోశాధికారిగా శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మాదిగలకు అన్యాయం చేశాయి

పెద్దపల్లిరూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని మాదిగలకు కల్పించకుండా కాంగ్రెస్, బీజేపీలు అన్యాయం చేశాయని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీ నేతలకు గుణపాఠం చెప్తామని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగారాం, నాయకులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

గోదావరిఖనిటౌన్: ఉపాధ్యాయుడు వేణుగోపాలస్వామి ఇటీవల మృతి చెందగా అతడి కూతుళ్లు భార్గవి, భవానీకి స్థానిక శ్రీరామ విద్యానికేతన్ పాఠశాల నుంచి రూ.10వేలు, తోటి ఉపాధ్యాయులు రూ.12వేల నగదు గురువారం అందజేశారు. శ్రీరామ విద్యానికేతన్ హెచ్.ఎం సూర్యదేవర జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మొద్దు

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దని బీఆర్‌ఎస్ కాలనీ పట్టణ అధ్యక్షుడు మేడి సదయ్య అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఆయన మాట్లాడారు. 3న గోదావరిఖనిలో మాజీ సీఎం కేసీఆర్ రోడ్డు షో, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

వరిలో కొత్త రకం వంగడం పరిశీలన



పరిశీలిస్తున్న శాస్త్రవేత్త, అధికారులు

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో రైతు పుల్లారావు భూమిలో సాగు చేసిన వరి కొత్త రకం కేఎస్‌ఎం–12368 స్వల్పకాలిక సన్నగింజ రకం పంటను కూనారం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ పరిశీలించారు. పంట మొదటి సంవత్సరం చిరు సంచుల పరీక్ష(మినీ కిట్స్) పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ధాన్యం సేకరించారు. 100కిలోల వరిధాన్యానికి సుమారుగా 62 నుంచి 63శాతం మంచి బియ్యాన్ని ఇస్తుందని, అన్నం నాణ్యత బాగుటుందని శాస్త్రవేత్త వివరించారు. ఏఈవో గణేశ్, రైతులు ఉన్నారు.

ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం



క్యాంపును ప్రారంభిస్తున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై త్రోబాల్ విసిరి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 2వ తేదీ నుంచి వచ్చేనెల 1వరకు ఈ ఉచిత శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. శిక్షణ శిబిరంలో ఫుట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్, భాస్కెట్‌బాల్, ఆర్చరీ, బాక్సింగ్, కరాటేలో శిక్షకులతో చిన్నారులకు శిక్షణ ఇప్పించనున్నట్లు జీఎం వివరించారు. అధికారులు లక్ష్మీనారాయణ, రామ్మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి



మంథని: మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

మంథని: న్యాయవాదుల సమస్య పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మంథని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మంత్రిని సన్మానించారు. పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలిసి మంత్రి మాట్లాడారు. పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న గడ్డం వంశీకృష్ణను ఆశీర్వదించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఎల్‌ఎన్. హరి బాబు, ప్రధాన కార్యదర్శి ముస్కుల సహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, న్యాయవాదులు మాదాడి ప్రభాకర్‌రెడ్డి, సువర్ణ చంద్రశేఖర్, చంద్రుపట్ల రమణకుమార్‌రెడ్డి, శశిభూషణ్ కాచే ఉన్నారు.

గడ్డం వంశీకి సీపీఎం మద్దతు

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకి సీపీఎం పార్టీ మద్దతు ప్రకటించింది. గురువారం మంథనిలో మంత్రి శ్రీధర్‌బాబు, అభ్యర్థి వంశీని కలిసి తమ మద్దతు తెలిపారు. వంశీ గెలుపునకు సీపీఎం శ్రేణులు కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య కోరారు. నాయకులు ముత్యంరావు, మహేశ్వరి, కుమారస్వామి, గణేశ్, సందీప్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మంథని మండలంలోని పలువురు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. గురువారం మంథనిలోని మంత్రి శ్రీధర్‌బాబు నివాసంలో సింగిల్‌విండో డైరెక్టర్లు లెక్కల కిషన్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, గడ్డం పోశంతో పాటు ఎక్లాస్‌పూర్ మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్, సూరయ్యపల్లి మాజీ ఎంపీటీసీ బీముని వెంకటస్వామి బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

పథకాలు గ్యారంటీగా అమలు చేస్తాం

కమాన్‌పూర్: ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. కమాన్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ బొజ్జ సాగర్ కాంగ్రెస్‌లో చేరారు. ముందుగా కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డు నుంచి మండల కేంద్రం వరకు కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, మాజీ ఎంపీపీ కోలేటి, నాయకులు అన్వర్, మోహన్, పిల్లి శేఖర్, మాజీ సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, కట్కం రవీందర్ పాల్గొన్నారు.

స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

రామగిరి: సెంటనరీకాలనీలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం సెంటనరీకాలనీలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. నాగెపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, తులసీరాంగౌడ్, కుమార్ పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి



మాట్లాడుతున్న దాసరి మనోహర్‌రెడ్డి

ఓదెల: ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసే మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. మండలంలోని కొలనూరు, ఓదెల, పొత్కపల్లి గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, జెడ్పీటీసీ గంట రాములుయాదవ్, పొత్కపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆల్ల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకురాలు దాసరి ఉష, నాయకులు బండారి ఐలయ్య యాదవ్ పాల్గొన్నారు.

అబ్బాపూర్‌లో ఇంటింటా ప్రచారం

జూలపల్లి: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని అబ్బాపూర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ రమాదేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ కరపత్రాలు పంపిణీ చేశారు.

ఎలిగేడు: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తామని ఎంపీపీ తానిపర్తి స్రవంతి అన్నారు. గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలించాలని ఎంపీపీ బాలాజీరావు ఉపాధిహామీ కూలీలను కోరారు. సుల్తానాబాద్ మండలంలోని అల్లీపూర్, సుద్దాల, తదితర గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

సుల్తానాబాద్: బీఆర్‌ఎస్‌తోనే పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పట్టణ కౌన్సిలర్లు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని గుడిమిట్టపల్లిలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ఎంపీపీ నూనేటి సంపత్ కిష్టంపేట, మీర్జంపేట గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మొట్లపల్లి ఎంపీటీసీ కొసల్య, మాదాసు సువర్ణ, మాజీ సర్పంచులు పుప్పాల నాగార్జున్‌రావు, శిలారపు మల్లయ్య, సిరికొండ కొమురయ్య, రవీందర్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంధ్య, నాయకులు మల్లేశ్, సదానందం, ఓదెలుగౌడ్, సతీశ్, నాని పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ప్రతిజ్ఞ

గోదావరిఖనిటౌన్: పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక సంజయ్‌నగర్ ఏరియా పరిధిలో దళితులు ప్రతిజ్ఞ చేశారు. దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు చిలుక ప్రసాద్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే పల్లెలు, పట్టణాల అభివృద్ధి



కమాన్‌పూర్: మాట్లాడుతున్న గోమాస శ్రీనివాస్

కమాన్‌పూర్: దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజలకు సుపరిపాలనతో పాటు పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు షో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలు బీజేపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, నాయకులు చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు జంగెపెల్లి అజయ్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, మల్లారపు అరుణ్, బర్ల సదానందం, అలుగువెళ్లి కృష్ణవేణి పాల్గొన్నారు.

రామగిరి: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతోందని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. గురువారం సెంటనరీకాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, నాయకులు సతీశ్, మెరుగు శ్రీకాంత్, తోట్ల రాజు, ఇరుగురాల సంపత్, పొన్నం శివకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మాటలు నమ్మొద్దు

ముత్తారం: బీఆర్‌ఎస్, కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. గురువారం రాత్రి అడవిశ్రీరాంపూర్, ఓడెడ్, ముత్తారంలో మాజీ ఎంపీ వెంకటేశ్ నేత, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ నేత చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు బిరుదు గట్టయ్య, నాయకులు జగదీశ్వర్‌రావు, మహేశ్, కుమార్, మల్లేశ్, కొమురయ్య పాల్గొన్నారు.

నేత్రదానం చేయండి

కోల్‌సిటీ: నేత్రదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ అధ్యక్షుడు, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి కే.ఎస్.వాసు, ప్రతినిధి కైలాసం అన్నారు. గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన తాటిపల్లి ఆగయ్య అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించడానికి కుటుంబ సభ్యులు ఆగయ్య నేత్రాలను ఐ బ్యాంకుకు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం తిలక్‌నగర్‌లో నేత్రదాత సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించారు. నేత్రదాత కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు.